# అనుబంధము 1

# పరిశీలించే ప్రశ్నలకు జవాబులు

### సర్వశక్తిగల దేవుడు ఉన్నాడా?

(*అధ్యాయం 1 కొరకైన ప్రశ్నలు -12వ పేజీలో కన్పిస్తాయి*)

1. ఎవడైనను అడగదగిన సంపూర్ణమైన ప్రశ్న, "దేవుడు ఉన్నాడా?" అనేది.
2. "దేవుడు ఉన్నాడా?" అనే ప్రశ్న గంభీరమైనది ఎందుకంటే, ఈ ప్రశ్నకు మనం ఎలా జవాబిస్తున్నామనేది జీవితంలో ఎదురయ్యే తక్కిన ప్రశ్నలయొక్క జవాబులమీద దాని ప్రభావం కనబడుతుంది.
3. దేవుడు ఉన్నాడని చెప్పడంతో బైబిలు ఆరంభమౌతుంది.
4. దేవుడున్నాడని మనం నమ్మేలా బలవంతపెట్టేది లోకము యొక్క రుజువు. భూమియు, విశ్వమును దేవుని యొక్క ఉనికిని అనర్గళంగా చాటుతుంది.
5. మానవుని ఉనికిని దేవునికి ఆరోపించకపోయినట్లయితే, (1) ప్రాణము యొక్క ఆరంభము, (2) ప్రకృతి చట్టము యొక్క ఉనికి, మరియు (3) కుటుంబము యొక్క ఉనికిని మనం వివరించలేం.

### బైబిలు దేవుని వాక్యము

(*అధ్యాయం 2 కొరకైన ప్రశ్నలు - 25వ పేజీలో కన్పిస్తాయి*)

1. "దేవునిచే ప్రేరేపింపబడిన" అని తర్జుమా చేయబడిన గ్రీకు ప్రయోగానికి, "దేవుడు ఊదెను" అని అక్షరార్థం. అనేక రకములైన ప్రోత్సాహాలతో మత సంబంధముకాని రచయితలు "ప్రేరేపింపబడినట్టు" చెప్పబడతారు, కాని దేవుడు తన ప్రేరేపణకు మూలమైయున్నట్టు బైబిలు రూఢిగా చెప్పుతుంది.

2. బైబిలును లయపరచడంలో డయోక్లేషియన్ విఫలుడయ్యాడు. వంద సవత్సరాలు అనంతరం, తాను క్రొత్త నిబంధనను నకలు తీయాలని కోరుకున్నట్టు మరొక రోమా చక్రవర్తి ప్రకటన చేయగా, ఇరవై – నాలుగు గంటల కాలంలోనే 50 ప్రతులు యివ్వబడ్డాయి.
3. పరిశుభ్రత, ఆరోగ్యమనే అలవాట్లు ఎరుగని ప్రపంచంలో వ్రాయబడి, మోషే రచనలు నవీన భావాలను నిరూపిస్తున్నాయి. విజ్ఞాన శాస్త్రవేత్తలు సూక్ష్మజీవులను కనిపెట్టడానికి మూడువేల సంవత్సరాలకు ముందే వ్రాయబడినా, వ్యాధి విస్తరణను నిరోధించడానికి సహాయపడే ఉపదేశాలు లేవీయ. 13:45 యిస్తుంది.
4. సాహిత్యం ఎరిగిన ప్రతి అంశం బైబిల్లో చేర్చబడి నలభైమందికి పైబడిన లేఖకులచే, దరిదాపు రెండువేల సంవత్సరాలుగా వ్రాయబడినా, అది పరిపూర్ణ మైన ఏకత్వాన్ని ప్రదర్శిస్తుంది.
5. బైబిలు యొక్క చర్చనీయాంశము యేసుక్రీస్తు అనే ఒక నరుని కథయైయుంది.
6. ఇతర ఏ గ్రంథముకంటే బైబిలు మానవాళిపై అధికమైన ప్రభావాన్ని కనుపరచు తుంది. అది చరిత్రయొక్క గమనాన్ని మార్చింది, సామ్రాజ్యాలను నిలబెట్టింది, మరియు దాని కట్టడలకు లోబడినవారికి దీవెనను, విజయాన్ని తెచ్చింది.
7. తన సొంత నిత్యత్వం కొరకు నిరీక్షణను, అభయాన్ని బైబిలు దాని పాఠకులకు యిస్తుంది, మరియు తాను ప్రేమించిన ఒకరు తన యొద్దనుండి కొనిపోబడి నప్పుడు అది అతనికి ఆదరణ కలిగిస్తుంది.
8. దేవుని వాక్యం యొక్క అద్భుతాలలో – దాని ప్రాచీనత్వం, నవీనత్వం, దాని భిన్నత్వం, దాని ఏకత్వం, దాని చర్చనీయాంశం, ప్రభావం, మరియు దాని ఆదరణ చేర్చబడ్డాయి.

## తండ్రియైన దేవుడు ఎవరు?

*(అధ్యాయం 3 కొరకైన ప్రశ్నలు – 40వ పేజీలో కన్పిస్తాయి)*

1. సత్యవంతుడును సజీవుడునైయున్న దేవుడు ఒకే ఒక being. ఆయన లోకాన్ని సృజించాడు ఆ ఒక్క beingగే నిత్యుడు, సర్వశక్తుడు, సర్వజ్ఞుడు, ఎప్పుడును ఉన్నవాడు.
2. పాత నిబంధనలో దేవత్వము యొక్క భావన ఆది. 1:26; ఆది. 3:22; ఆది. 11:7, మరియు 6:8లో కన్పిస్తుంది.

3. ప్రభువైన యేసు యొక్క బాప్తిస్మము, మానవ విమోచనకొరకైన పని, ప్రార్థన, గ్రేట్ కమీషన్ బాప్తిస్మము అనే ఉదాహరణలు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలనే వారు సహకారంతో పని చేస్తున్నట్టు చూపుతున్నాయి.
4. నరుడు దేవుని యొద్దకు వచ్చే ఒకే మార్గము యేసు క్రీస్తు ద్వారానే. దేవునికిని నరునికిని మధ్య అధికార పూర్వకమైన మధ్యవర్తి ఆయన మాత్రమే.
5. దేవదూతలద్వారా గాని, పరిశుద్ధులు లేక యితర ప్రజలద్వారా (బ్రతికినా లేక చచ్చినా) గాని దేవుని సమీపింప వీలుపడదని యోహాను 14:6 మరియు 1 తిమోతి 2:5 బోధిస్తున్నాయి. తండ్రియొద్దకు యేసుక్రీస్తే మార్గం.
6. మానవ జాతిలో తనకుండే బాంధవ్యాన్ని ప్రతిబింబించే దానికొరకు ప్రభువైన యేసు "మనుష్య కుమారుడని" పిలువబడ్డాడు; దేవునితో ఆయనకున్న సంబంధాన్నిబట్టి, "దేవుని కుమారుడని" ఆయన పిలువబడ్డాడు.
7. దేవుని గూర్చి బైబిల్లో బోధింపబడిన కొన్ని వాస్తవాలు యివి: (1) తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మలనే వారు ఉన్నారు. (2) వారు ముగ్గురుచేరి ఒక మహత్తరమైన దేవత్వమైయున్నారు. (3) వారు ముగ్గురు ఏకమైయున్నారు; ఒకటిగా ఉంటారు. (4) వారు నిత్యులైయుండి సృజింపబడిన వాటన్నిటికి వారు భిన్నమైయుంటారు. (5) చిత్తమందును ఉద్దేశమందును వారు ఒకటైయుంటారు.
8. దేవుడు సమస్తాన్ని సృజించాడన్న వాస్తవం మీద ఈ సత్యాలు ఆధారపడి యుంటాయి: (1) వాస్తవాలన్నిటి వెనుక ఉన్నవాడు ఆయనే. (2) ఆయన నిత్యుడు. (3) ఆయన సర్వశక్తుడు. (4) ఆయన సర్వము నెరిగినవాడు. (5) ఆయన ఎచ్చటనైనా ఉండువాడు. (6) ఆయన సత్యవంతుడు సజీవుడునైన దేవుడు.
9. సమస్తాన్ని ఏకంగా పట్టియుంచుతూ, దేవుడు లోకంలో పని చేస్తూ ఉంటాడని కొలస్సీ. 1:16, 17లో చెప్పబడెను. లోకాన్ని ప్రకృతి సూత్రాలతో సర్వశక్తిగల చెయ్యి మెయిన్‌టెయిన్ చేస్తున్నట్టు తార్కిక జ్ఞానమును, గమనించు శక్తియు మనకు తెలుపుతున్నాయి. ప్రజలందరికి గాలి, నీరు, భూమికొరకు యింకా సూర్యరశ్మి అనువాటిని ఆయన ప్రసాదించుచునే ఉన్నాడు.
10. యేసుక్రీస్తు ద్వారా దేవుని యొక్క నీతి తీర్పులు వ్యక్తిగతమైనవి, నిర్దిష్టమైనవి, మరియు సార్వత్రికమైనవి.

## యేసు, దేవుని కుమారుడు

*(అధ్యాయం 4 కొరకైన ప్రశ్నలు - 48వ పేజీలో కన్పిస్తాయి)*

1. క్రైస్తవ్యం యొక్క కేంద్రస్థానంలో యేసుక్రీస్తు దేవుని కుమారుడనే సత్యము నిలిచియుంది.
2. ఆయన వంశావళిలోని కొన్ని ప్రత్యేకమైన వాటితో కలిపి, ప్రభువైన యేసు యొక్క జన్మ ప్రవచింపబడింది. జన్మ స్థలము, జన్మ విధము ముందుగా సూచింపబడ్డాయి. ఆయన ఐగుప్తునకు కొనిపోబడడం, ఆయన జనన కాలములో శిశువుల వధ ప్రవచింపబడింది. గలిలయలో ఆయన జీవించడం, యెరూషలేములో విజయవంతమైన ప్రవేశము, ఆయనకు ముందుగా వచ్చువాడు, అతని పనిని గూర్చిన ప్రవచనాలు ముందుగా చెప్పబడ్డాయి. ఆయన పరిచర్య, ఉపమానాలతో కూడిన ఆయన బోధ, అన్యజనులలో ఆయన పని, యూదుల నాయకులు ఆయనను (తిరస్కరించడం) నిరాకరించడం అనేవి అన్నీ ముందుగానే చెప్పబడ్డాయి. ప్రభువైన యేసు అప్పగింపబడడం, ఆయన మరణం బహు వివరంగా ప్రవచనమందు చిత్రింపబడింది. ఆయన సమాధి, పునరుత్థానాలు, ఆరోహణము సమాచారంతో చేర్చి, మరణ సమయంలో ఆయన పలికే మాటలు సహా ముందుగానే రికార్డు చేయబడ్డాయి (43-45 పేజీలను చూడు).
3. ప్రభువైన యేసు జీవితానికి సంబంధించిన ప్రవచనాల నెరవేర్పు, ఆయన దైవమనియు, బైబిలును వ్రాసిన మనుష్యులు దైవ ప్రేరేపితులనియు చూపుతుంది.
4. అబ్రాహాము పుట్టకమునుపే తానున్నట్టును, లోకము పుట్టకమునుపే ఆయన దేవునియొద్ద ఉన్నట్టును ప్రభువు చెప్పుకున్నాడు. తాను పరలోకమునుండి అరుదెంచినట్టును, భూమిమీద తనకు సర్వాధికారమున్నట్టును ఆయన బోధించాడు.
5. తాను లోకమునకు వెలుగైయున్నట్టు యేసు చెప్పి; అప్పుడు ఆయన గుడ్డివానికి చూపునిచ్చాడు. జీవాహారము తానే అయ్యున్నట్టు తన్ను గూర్చి చెప్పుకున్నాడు మరియు ఆయన అయిదువేల మందికి ఆహారం పెట్టాడు. పునరుత్థానమును జీవమును తానైయున్నట్టు చెప్పుకున్నాడు, మరియు ఆయన చనిపోయిన లాజరును బ్రతికించాడు.
6. ప్రభువైన యేసు యొక్క మంచితనం పిలాతు భార్యచే, హేరోదుచే, సిలువమీద దొంగచే, కడకు యూదాచే కూడా గుర్తించబడింది.

7. ప్రభువు దినము, ప్రభురాత్రి భోజనము, బాప్తిస్మము, మరియు మన క్యాలండరు తేదీలు నేటి మన ప్రపంచం మీద ప్రభువైన యేసు యొక్క తాకుడుకు రుజువులుగా ఉన్నాయి.

## పరిశుద్ధాత్మ ఎవరు?

*(అధ్యాయం 5 కొరకైన ప్రశ్నలు – 57వ పేజీలో కన్పిస్తాయి)*

1. ప్రశ్న "ఏమి?" అనే దానికంటే "ఎవరు?" అయ్యుండాలి, ఎందుకంటే పరిశుద్ధాత్మ ఒక (being) జీవి. వ్యక్తిత్వంతో కూడిన ఒక దైవికమైన వ్యక్తి.
2. తీర్మానాన్ని, మనస్సును, చిత్తాన్ని, (తెలివిని) జ్ఞానాన్ని, ఉద్వేగాన్ని కనుపరచుతున్న వాస్తవాన్ని బట్టి ఆయన సజీవుడగు వ్యక్తియేగాని, కేవలం శక్తి కాదని పరిశుద్ధాత్మ ప్రదర్శించుకొంటున్నాడు.
3. అధికారాలను లేక శక్తులను నిందించడాన్ని "దుఃఖపరచుట," "అవమాన పరచుట," "ఆర్పుట" వంటి పదాలతో పద్య సంబంధమైన, లేక అలంకార సంబంధమైన, సందర్భాల్లో తప్ప మామూలుగా వర్ణన చేయరు. ఈ వచనాల యొక్క సందర్భం అటు పద్య సంబంధమైనదిగాని లేదా అలంకార సంబంధ మైనది గాని కాదు. నేను పరిశుద్ధాత్మను దుఃఖపరచగలిగినా, అవమాన పరచగలిగినా, ఆయన తప్పక వ్యక్తియైయుండి తీరాలి.
4. తండ్రితోను, కుమారునితోను పరిశుద్ధాత్మ – నిత్యముండుట, అన్ని ఎరిగియుండుట, సర్వశక్తికలిగియుండుట, ప్రతి చోట హాజరవ్వుట అనే లక్షణాలను పంచుకొంటాడు. తండ్రి, కుమారులకువలె, ఆత్మకు కూడా సృష్టింపగల శక్తి ఉంది.

## దేవుడు నరరూపు దాల్చాడు

*(అధ్యాయం 6 కొరకైన ప్రశ్నలు – 67వ పేజీలో కన్పిస్తాయి)*

1. దేవుడు నరరూపు ఎలా దాల్చాడో క్రొత్త నిబంధనలోని తొలి నాలుగు సువార్త రచనలు బయలుపరచుతాయి.
2. జన్మ ప్రభువైన యేసు యొక్క ప్రారంభం కాదు. లోకము పుట్టకమునుపే ఆయన తండ్రియొక్క మహిమలో పాలుగలవాడైయున్నాడు.
3. యోహాను 1:1–5 ఈ నాలుగు గొప్ప సత్యాలను బోధిస్తుంది: (1) ప్రభువైన

యేసు సృష్టి కాదు. (2) యేసుద్వారా దేవుడు లోకాన్ని సృష్టించాడు. (3) జీవులకు ప్రాణ ప్రాప్తినొసంగువాడు యేసే. (4) సజీవులకును మృతులకును ప్రభువు యేసే.

4. (1) పరలోకాన్ని వీడి, (2) నరరూపు దాల్చి, (3) మానవ మాత్రులకు సేవలుసల్పి, (4) మరణానికి అప్పగించుకొనుటకు ప్రభువైన యేసు దిగివచ్చాడు.
5. దేవుడు నరరూపు దాల్చాడన్న వాస్తవం క్రైస్తవ్యానికి ప్రధానమైన సత్యమైయుంది.
6. ఆయన కన్య గర్భమున జన్మించినందున ప్రభువైన యేసు జననం సాటి లేనిదైయుంది.
7. ప్రభువైన యేసు (1) ముందును యిప్పుడును దేవుడైయున్నాడనియు, (2) నరరూపు దాల్చాడనియు, (3) దేవ – మానవుడుగా ఆయన భూలోకంలో జీవించాడనియు మనం ఎన్నడూ మరువ కూడదు.
8. యేసు దేవుడై యున్నాడు: మనిషి చీమ యొక్క రూపాన్ని దాల్చేకంటే, ఆయన నరరూపు దాల్చుటయే ఆయన బహుగా క్రిందికి దిగినట్లైంది.

## (ప్రభువైన) యేసును మనం ఏ దృష్టితో చూద్దాం?

*(అధ్యాయం 7 కొరకైన ప్రశ్నలు – 79వ పేజీలో కన్పిస్తాయి)*

1. ఇతరులను భయంకరమైన ఆపద (అపాయం) నుండి తప్పించేవానిని 'రక్షకుడు' అనే పదం సూచిస్తుంది.
2. ఆయన మనలను మన పాపములనుండి రక్షించువాడు గనుక ప్రభువైన యేసు సాటిలేని రక్షకుడై యున్నాడు. ఆయన ఆత్మసంబంధమైన రక్షకుడు.
3. "క్రీస్తు" అంటే "అభిషిక్తుడు లేక దేవునిచే ఏర్పరచబడినవాడు" అని అర్థం.
4. ప్రభువైన యేసు యొక్క బాప్తిస్మమప్పుడు దేవుడు ఆయనను తన కుమారుడుగా ప్రకటించినందున యేసు దేవుని కుమారుడని మనకు తెలుసు. ఆత్మ, నీళ్లు, రక్తము అనే మూడు సాక్ష్యాధారాలు మనకు యివ్వబడినట్టు అపొస్తలుడైన యోహాను అన్నాడు.
5. పరిశుద్ధాత్మ, నీళ్లు, రక్తమును గూర్చి మాట్లాడటంలో, ప్రభువైన యేసు జీవితంలోని సంఘటనలను అపొస్తలుడు సూచిస్తున్నాడు. నీళ్లలో ఆయన బాప్తిస్మం పొందినప్పుడు ఆత్మ ఆయన మీదికి దిగివచ్చాడు. మరియు రక్తము అనేది ఆయన మరణాన్ని చుట్టుకున్న సంఘటనలను సూచిస్తుంది.
6. యేసును ప్రభువుగాను క్రీస్తుగాను అంగీకరించవలసిందిగా పేతురు తన శ్రోతలకు

పిలుపు నిచ్చాడు (సవాలు చేశాడు) (అపొ. 2:36).

7. యేసు ప్రభువైయున్నట్టయితే (ఆయన అయ్యున్నాడు), ఆయన బోధకు మనం లోబరచుకొని మన జీవితాలలో ఆయనకు మొదటి స్థానాన్ని యివ్వవలసిన వారమైయున్నాం.

## (ప్రభువైన) యేసు భూలోకానికి ఎందుకు వచ్చినట్టు?

*(అధ్యాయం 8 కొరకైన ప్రశ్నలు – 90వ పేజీలో కన్పిస్తాయి)*

1. ప్రభువు భూలోకానికి అరుదెంచడం మానవ చరిత్రలో మహా ఘనమైన సంభవమైయుంది. ఆయన అవతరించి సిలువపై మరణించడం మీద మన రక్షణ ఆధారపడియుంది.
2. యేసు సంపూర్ణమైన నరుడు సంపూర్ణమైన దేవుడునైయుండెను.
3. యేసు సంపూర్ణమైన దేవుడు సంపూర్ణమైన నరుడైయుండెను.
4. తన పరిచర్య, మరణము పునరుత్థానమువలన – మన ప్రభువు తన సంఘము అని పిలిచే ఒక జనమును వెలుపలికి పిలువ వచ్చాడు.
5. ప్రభువు పన్నెండు మంది అపొస్తలులను ఏర్పరచుకొని వ్యక్తిగతంగా వారికి తర్ఫీదు నిచ్చాడు, అయితే ఆయన వెడలిపోయిన పిమ్మట వారు చేయవలసిన పనికి ఆయన వారికి తర్ఫీదు నిచ్చినట్టు గోచరిస్తుంది (యోహాను 14:19).
6. ఆయన యొక్క ఆత్మ సంబంధమైన శరీరముగా ఉండడంద్వారా క్రీస్తు యొక్క జీవితానికి మనమెలా ప్రత్యుత్తరం యివ్వాలో పత్రికలు మనకు చూపుతున్నాయి.
7. లేదు, ఆయన సంఘంగా లేకుండ మనం ప్రభువైన యేసు జీవితానికి తగినట్టుగా ప్రత్యుత్తరమియ్యలేము.
8. ఆయన సంఘంలో మనం జీవించకుండ ఈ లోకంలో మనకున్న ప్రభువు యొక్క పనిని మనము నెరవేర్చలేము.

## సిలువ మరియు సంఘము

*(అధ్యాయం 9 కొరకైన ప్రశ్నలు – 103వ పేజీలో కన్పిస్తాయి)*

1. మానవుల కొరకు దేవుని కుమారుడు తన జీవితాన్ని సిలువపై త్యాగం చేయడం బైబిలు కథ యొక్క (హృదయమై) కేంద్ర స్థానమైయున్నది.
2. క్రైస్తవ్యం యొక్క కేంద్ర స్థానంలో మాత్రమే పాపము కొరకైన దైవ బలియు, బలియైన ఆయన మృతులలోనుండి లేచుటయు ఉన్నవి.

3. సంఘములేని క్రైస్తవ్యము నిలువనేరదు; ఎందుకంటే శరీరం లేకుండ శిరస్సు పని చేయనేరదు, శిరస్సు లేకుండ శరీరం కూడా (పనిచేయ నేరదు).
4. సిలువ (1) సంఘాన్ని సృష్టించుతుంది, (2) సంఘాన్ని పవిత్రపరచుతుంది, (3) సంఘాన్ని బలపరుస్తుంది లేక ప్రోత్సాహపరచుతుంది.
5. తనయందు విశ్వాసము ద్వారాను (రోమా 10:10), పాపముల విషయమై మారుమనస్సు పొందుట ద్వారాను (అపొ. 11:18), దేవుని కుమారుడని యేసు క్రీస్తును ఒప్పుకొనుట ద్వారాను (రోమా 10:10), క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారాను ఒకడు క్రీస్తు శరీరములో ప్రవేశించువాడై యుంటాడు (గలతీ. 3:27).
6. జీవమునూ పాపక్షమాపణనూ పొందువారమై ఉండేలా ప్రభువు మనలను ఆహ్వానిస్తున్నాడు.
7. ప్రభువైన యేసు యొక్క శరీరమే సంఘము.

## "సంఘము" అనగా నేమి?

(*అధ్యాయం 10 కొరకైన ప్రశ్నలు – 112వ పేజీలో కన్పిస్తాయి*)

1. పరిశుద్ధాత్మచే ఉపయోగించిన పదాలను అర్థం చేసికొనడం ప్రధానం. (మాటల) పదాల అర్థాలకు, ఉదాహరణలకు మరియు ప్రభువును ఆయన అపొస్తలులును ఉపయోగించిన భావ రూపాలకు బైబిలు ప్రపంచాన్ని మనం చదవడానికి యిష్టపడాలి (పేజీలు 105నుండి 110వరకు) మరియు అనుబంధము 269వ పేజీలో చూడు.
2. "సంఘము" అనే పదం క్రీస్తు యొక్క సువార్తకు లోబడి, క్రీస్తు రక్తముచే విమోచింపబడిన సభను లేక సమూహాన్ని సూచిస్తుంది. ఒక స్థలంలో స్థానికంగా కూడే క్రైస్తవుల సభను లేక సమావేశాన్ని "సంఘము" అని అంటారు. లోక వ్యాప్తంగా విమోచింపబడిన వారినందరిని కూడా, అది సూచిస్తుంది.
3. సంఘము దేవుని ఆలయమనే వాస్తవానికి దేవుడు తన ప్రజల మధ్య నివసిస్తాడని అర్థం. ఈ కారణాన్నిబట్టి, దేవుడు మనమధ్య నివసించే ప్రజలంగా మనం జీవించాలి, పని చేయాలి, ఆరాధించాలి.
4. క్రైస్తవులు సంఘమనే, "సజీవమైన" కట్టడంగా రూపొందుతారు. ప్రతి క్రైస్తవుడును నిరంతరం ఎదిగే స్థితిలో నిలిచియుండాలి.

5. పురుషుడు భార్యకు శిరస్సైయున్నట్లు, క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నాడు. పురుషుడు తన భార్యను ప్రేమించినట్లు క్రీస్తు సంఘమును ప్రేమించును.
6. విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకొనుట, మరియు బాప్తిస్మము అనేవాటి ద్వారా ఒకడు క్రీస్తు సంఘములో ప్రవేశిస్తాడు. రక్షింపబడిన ప్రతి వ్యక్తిని దేవుడు తన సంఘములో చేర్చుకుంటాడు; మనిషి చేర్చుకోడు.
7. సంఘము క్రీస్తు యొక్క నామాన్ని ధరించుకొంటుంది, దేవుని ఆరాధించడానికి కూడుతుంది, క్రీస్తు పనిని భూలోకంలో జరిగిస్తుంది. క్రీస్తు పంపిన పరిశుద్ధాత్మ క్రైస్తవులలో నివసిస్తాడు.

## ఎన్నడూ చెప్పబడనంత మహా గొప్ప కథకు తదుపరి

(*అధ్యాయం 11 కొరకైన ప్రశ్నలు - 132 పేజీలో కన్పిస్తాయి*)

1. సంఘము గ్రేట్ కమీషన్ యొక్క (మత్తయి 28:18-20) నెరవేర్పైయుంది, మరియు ఇదే భూమిమీద క్రీస్తు యొక్క శరీరమైయున్నది.
2. అపొ. 2:1లో "వారు" అనే సర్వనామము అపొ. 1:26లో "పన్నెండుమంది అపొస్తలులను" సూచిస్తుంది. పెంతెకొస్తు దినాన అపొస్తలులు తప్ప వేరెవ్వరు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినట్టు బైబిలు ఎక్కడా సూచించ లేదు.
3. దేవుని వర్తమానాన్ని బయలుపరచే సామర్థ్యం కలవాడైయుండడానికి ఆ వర్తమానం దేవుని యొద్దనుండి వచ్చిందని స్థిరపరచడానికిని, అద్భుతములు చేయు వరములను యితర క్రైస్తవులకు ప్రసాదించగలగడానికిని, అపొస్తలులు పరిశుద్ధాత్మతో బాప్తిస్మం, పొందారు.
4. పరిశుద్ధాత్మయందు అపొస్తలులు పొందిన బాప్తిస్మం, క్రొత్త నిబంధన దైవ ప్రేరేపితులైన మనుష్యులవలన అనుగ్రహింపబడిందని స్థిరపరుస్తుంది.
5. క్రీస్తు దేవత్వానికి, ఆయన అద్భుతాలు, ఆయన పునరుత్థానం, ప్రవచనపు నెరవేర్పు, సాక్షుల సాక్ష్యం, ఆత్మ అరుదెంచడం రుజువులుగా ఉన్నట్టు పేతురు పలికాడు.
6. దేవుని విమోచనా సంకల్పానికి క్రీస్తు యొక్క పునరుత్థానం అతి ప్రాముఖ్యం. ఆయన మృతులలోనుండి లేపబడియుండని యెడల క్రీస్తు దేవుని కుమారుడుగా ఎంచబడేవాడు కాడు.
7. పాపములో నశించియుండడం కంటే ఎక్కువ ఘోరమైన విపత్తు లేక ఆపద ఏదీ ఉండదు.

8. రక్షణ యొక్క షరత్తులకు సంబంధించి, మార్కు 16:15, 16 విశ్వాసాన్ని; లూకా 24:46, 47 మారుమనస్సును; మత్తయి 28:18–20, పాపముల క్షమాపణ నిమిత్తము బాప్తిస్మమును నొక్కి చెప్పుతున్నాయి.
9. అపొ. 22:16, అపొ. 2:38తో కలిసి, బాప్తిస్మము పాపక్షమాపణ కొరకని రుజువు చేస్తున్నాయి.

## క్రొత్త నిబంధన సంఘము

(అధ్యాయం *12* కొరకైన ప్రశ్నలు - *145*వ పేజీలో కన్పిస్తాయి)

1. "అపొస్తలుల బోధకు తమ్మును తాము భక్తి పూర్వకంగా అప్పగించుకొన సాగిరి" అంటే, ఆత్మ ప్రేరేపితులుగా అపొస్తలులు వేటిని బోధించారో వాటిని వారు నమ్మకముగా గైకొనిరని భావం. దేవుని వాక్యానికి క్రైస్తవులు అదే విధంగా కట్టుబడియుండాలి.
2. యెరూషలేము సంఘము ఒకే మనస్సు, హృదయం, బోధను (ఉపదేశాన్ని) పంచుకొన్నది.
3. దయతో కూడినదై నేటి సంఘము సహితం దేవుని వాక్యానికి లోబడి యుండాలి. సువార్తకు విధేయుడైన ప్రతి వ్యక్తి క్రీస్తుతోను, సంఘమందలి సభ్యులందరితోను ఏకం చేయబడ్డాడు. ఒకే హృదయము, జీవితంతో క్రైస్తవులు ఒకే కుటుంబమైయున్నారు.
4. క్రొత్త నిబంధన సంఘం ఏది అనేదాని గూర్చిన తీర్మానం, దేవునికొరకు, మన అనుదిన జీవితం, ఆత్మ సంబంధమైన మన గుర్తింపు, మన ఆరాధన మరియు మన ఆత్మ సంబంధమైన సేవ అనే వాటిని ఇన్ఫ్లూయన్స్ చేస్తుంది లేక ప్రభావితం చేస్తుంది.
5. క్రొత్త నిబంధన సంఘం పెంతెకొస్తు దినాన ప్రారంభింపబడిందని అపొ. 2:41–47; 5:11; 7:38; మరియు 8:1, 3 చూపుతున్నాయి.
6. దేవుని వాక్యంనుండి తొలిగిపోవడం అధికంగా రెండవ శతాబ్దంలో జరగనారంభించింది ఏడవ శతాబ్దంలో రోమన్ కథోలిక్ సంఘారంభముతో ప్రారంభించి, పోప్ మరియు చిక్కైన నానా విధములగు అధికార స్థానాలు ఈ భ్రష్టత్వంతో కలిసాయి. 17వ శతాబ్దంలో యితర మత శాఖలు ఆరంభించి పెరుగనారంభించాయి.
7. వ్యక్తులుగా క్రైస్తవులు క్రీస్తు శరీరంగా కూర్చబడతారు.

8. క్రొత్త నిబంధనలో కనబడేది గాక మరి యింకా ఏ పేరైనా, క్రొత్త నిబంధన సంఘంగా ఒక గుంపును గుర్తించదు.
9. అవును. దేవుని ఆజ్ఞలననుసరించి స్థాపింపబడి, క్రొత్త నిబంధన సంఘము యొక్క అనుమతి పొందిన ఆచరణలనే నేటి క్రైస్తవులు అనుసరించాలి లేక వెంటాడాలి.

## దేవుని ప్రజల కొరకు ప్రత్యేకమైన పదజాలం

*(అధ్యాయం 13 కొరకైన ప్రశ్నలు – 159వ పేజీలో కన్పిస్తాయి)*

1. దేవుడు ఇశ్రాయేలీయుల రాజు, వారి ప్రభుత్వానికీ శిరస్సు మరియు వారి మతానికీ శిరస్సే. ఇశ్రాయేలు దైవిక రాజ్యమైయుండెను (అంటే, దేవుడు ఏలే జనాంగం).
2. రాజైన సౌలు దేవుడైన యెహోవా యొక్క సేవకుడు. అతని అధికారము మోషే ధర్మశాస్త్రాన్ని బట్టి పరిమితి చేయబడింది.
3. దానియేలు ప్రవచనాన్ని బట్టి, రానైయున్న రాజ్యము ప్రత్యేకమైయుంటుంది. అది నిత్యరాజ్యము, తక్కిన రాజ్యములనన్నిటిని మించిన సహజ లక్షణములు దానికుంటాయి.
4. పరిశుద్ధాత్మ యొక్క నడిపింపుద్వారా మెల్లమెల్లగా "రాజ్యము" అనే పదం యొక్క స్థానంలో "సంఘము" అనే పదం ప్రక్షిప్తం చేయబడింది. క్రీస్తు యొక్క రాజరికపు పాత్ర ప్రజల యొక్క హృదయాలపై క్రియ జరిగించుతూ సంఘాన్ని నిర్మించుతుందో ఈ పద ప్రయోగం చూపుతోంది.
5. పౌలు దేవుని రాజ్యంలో ఉన్నాడు కాని పరలోక సంబంధమైన రాజ్యంలో ప్రవేశించాలని ఎదురు చూచాడు. నమ్మకమైన క్రైస్తవులు నేడు క్రీస్తు యొక్క ఆత్మ సంబంధమైన ఆధిపత్యంలో ఉన్నారు, కాని, దేవునితోను, క్రీస్తుతోను, పరిశుద్ధాత్మతోను నిత్యత్వంలో సంపూర్ణమైన, సన్నిహితమైన సంబంధంలోనికి ప్రవేశిస్తారు.
6. "సంఘము" అనే పదం క్రొత్త నిబంధనలో 114 సార్లు ఉపయోగింపబడింది. క్రొత్త నిబంధనలో ఈ ప్రాముఖ్యమైన పదాన్ని అర్థం చేసికోకుండ, క్రీస్తు యొక్క రక్షణా విధానాన్ని మనం అర్థం చేసికోలేం (అనుబంధము 3, 269వ పేజీ చూడు).
7. అపొ. 19:25లో ఉన్నట్టు, "సంఘము" అంటే సాధారణంగా గుంపుగా కూర్చు లేక సమావేశము అని అర్థం.

8. క్రొత్త నిబంధనలో "సంఘము" అనే పదము మత సంబంధమైన లేక "బయటికి పిలువబడిన" సమావేశమని ఎల్లవేళలా భావం కాదు.

## సంఘము యొక్క దైవికమైన పేర్లు

(*అధ్యాయం 14 కొరకైన ప్రశ్నలు – 172వ పేజీలో కన్పిస్తాయి*)

1. క్రీస్తు రాజు (శిరస్సు) అయ్యున్నాడు, మరియు సంఘము యొక్క సభ్యులు ఆత్మ సంబంధమైన తన రాజ్యము యొక్క పౌరులైయున్నారు.
2. క్రీస్తు సంఘాన్ని స్థాపించాడు, దాన్ని కొన్నాడు, దానికి సొంతగాడైయున్నాడు, దానికి శిరస్సుగా పని చేస్తున్నాడు. ఆ సంఘాన్ని "దేవుని సంఘము" అని కూడా వ్యవహరింపవచ్చు.
3. దేవునిచే సంఘమునకు ప్రత్యేకమైన పేర్లు లేక బిరుదులు యివ్వబడ్డాయి. అవి దేవునియొక్క ఉద్దేశాన్ని సఫలం చేస్తాయి, వాటిని మనం ఉపయోగించాలి.
4. బైబిలు చెప్పినట్టే మనము సంఘాన్ని సూచించినప్పుడు, దేవుడు ఎలాగుండాలని మనలను ఉద్దేశించాడో, సరియైన ఆ జాడలో మనలను మనం నిలుపుకుంటాం.
5. క్రైస్తవులు దేవుని కుటుంబమైయున్నారు. వారు మార్పుపొందిన సమయంలో, దేవుడు ప్రజలను తన కుమారులనుగా స్వీకరిస్తారు, కుటుంబ అవకాశ భాగ్యాన్ని ప్రసాదించి క్రీస్తుతో కూడ వారిని నిత్య జీవమునకు వారసులనుగా చేస్తాడు.
6. తన అనుచరులు ఎలా జీవించాలని ప్రభువైన యేసు బోధించారో అలాగే "క్రైస్తవుడనేవాడు" క్రీస్తు ననుసరించేవాడు.
7. "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము" అని పౌలు అన్నాడు.
8. మార్పుపొందిన సమయాన, ఒకడు దేవుని బిడ్డగా స్వీకరింపబడతాడు. అతనికి లేక ఆమెకు నిత్యమైన స్వాస్థ్యముంటుంది. భూమిమీదనున్న దేవుని కుటుంబం యొక్క బలము, ఆధారములు కూడా ప్రాప్తిస్తాయి. దేవుడు తండ్రిగాను, ప్రభువైన యేసు జ్యేష్ఠుడైన సహోదరుడుగాను, క్రైస్తవులందరు అన్నదమ్ములుగాను అక్కచెల్లండ్రుగాను ఉంటారు.
9. "శిష్యుడు" అనే పదం క్రొత్త నిబంధనలో 238 సార్లు కన్పిస్తుంది.
10. శిష్యుడనేవాడు తన కంటే గొప్పవానికి తన్ను తాను అప్పగించుకొన్నవాడై, ఆ గొప్పవాని యొద్ద నేర్చుకొంటూనే ఉంటాడు. అతడు ఒక శ్రోత, నేర్చుకునేవాడు, నేర్పు పొందుతూ పని చేసేవాడు.
11. "పరిశుద్ధులు" దేవుని కొరకు ప్రత్యేకపరచబడినవారు. ఆమె లేక ఆతడు

క్రైస్తవుడుగా మారినప్పుడు, ఆ వ్యక్తి పరిశుద్ధుడౌతాడు, దేవుని కొరకు ప్రత్యేకపరచబడిన వాడౌతాడు. పరిశుద్ధులు పరిశుద్ధమైన పిలుపుతో పిలవబడినవారు, పరిశుద్ధమైన ప్రవర్తనగలిగి జీవించేవారు, అంత్య దినమున దేవుని సన్నిధిని "పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను, నిరపరాధులుగాను" కనబడాలని అపేక్షించారు (కొలస్సీ. 1:22 చూడు).

## క్రీస్తు, సంఘమునకు శిరస్సు

*(అధ్యాయం 15 కొరకైన ప్రశ్నలు – 180వ పేజీలో కన్పిస్తాయి)*

1. వెలుపటికి వచ్చి ఎదుటిగా నడిపించని నాయకత్వం నిజమైన నాయకత్వం కాదు.
2. క్రీస్తు సంఘాన్ని తన చట్టముచే నడిపిస్తాడు (ఎఫెసీ. 1:21, 23; కొలస్సీ. 1:18, 19లను చూడు).
3. కాలాంతరంవరకు సంఘమునకు శిరస్సుగా క్రీస్తు పాలన చేస్తాడు.
4. లోపంలేని జీవితాన్ని జీవించడంచేతను, తండ్రియైన దేవుని పట్ల విధేయత చేతను ప్రభువైన యేసు మనకు పరిపూర్ణమైన రక్షకుడైయున్నాడు.
5. మనం దేన్ని తేరి చూస్తామో అలా మనం రూపొందుతాం. ఎలా జీవితాన్ని గడపాలి అనేదానికి క్రైస్తవులు మాదిరి కొరకు క్రీస్తు వైపు తేరిచూస్తారు. లోపంలేని తన జీవితముతో ఆయన ఎల్లవేళల వారిని నడిపిస్తాడు.
6. (దీన మనస్సు) అణకువలోను సేవ చేయడంలోను క్రీస్తు యొక్క మాదిరిని మనం వెంబడించాలి.
7. కావలసిన లేక అవసరమైన ఏ విషయంలోనైనా ఒకరికొకరు సేవ చేయడం చేత క్రైస్తవులు "ఒకరి పాదములు ఒకరు కడుగు" కొంటారు.

## సంఘమందు ప్రవేశించుట

*(అధ్యాయం 16 కొరకైన ప్రశ్నలు – 187వ పేజీలో కన్పిస్తాయి)*

1. దాని మూలము, దాని అమూల్యమైన వెల, మరియు దాని మీద ఉంచబడిన అపూర్వమైన విలువచే ప్రభువు సంఘము యొక్క విలువ కట్టలేని యోగ్యత చూపింపబడింది.
2. అవును. గ్రేట్ కమీషన్ యొక్క షరత్తులు నేడు మనపై కట్టబడియున్నాయి.

లోకాంతమువరకు అమలులో ఉంటాయి (మత్తయి 28:18-20).

3. సిలువ మీద దొంగ రక్షింపబడినట్టు మనం రక్షింపబడలేము ఎందుకంటే, ఆ దొంగ పాత చట్టం (నిబంధన) క్రింద మరణించాడు. ఇప్పుడు, క్రీస్తు మనకొరకు చనిపోయాడు, మనము ఆయన గ్రేట్ కమీషన్‌కు లోబడాలి.
4. నేడు సంఘములో సభ్యుడు కావాలంటే, ఒకడు నమ్మి, మారుమనస్సు పొంది, క్రీస్తును ఒప్పుకొని, బాప్తిస్మం పొందవలసిందే (అపొ. 2:38, 47).
5. రక్షింపబడినవారిని ప్రభువు సంఘానికి ఏ మనుష్యుడు చేర్చడు; ఆ పని దేవుడు మాత్రమే చేస్తాడు.
6. క్రైస్తవుడు అవ్వడానికి (అపొస్తలులు) కార్య గ్రంథంలో ఏమి చేయబడిందో అలాగున ఒకడు జరిగించినప్పుడు కార్య గ్రంథంలో తన చిత్తానికి విధేయులైన వారికి ఏమి జరిగించాడో వానికి కూడా దేవుడు అలాగే చేస్తాడు.
7. అపొ. 2లోని జనులు చేసినట్టే ఒకడు సువార్తకు లోబడుటవలన క్రీస్తు సంఘములో తాను చేర్చబడినట్టు అతడు నిశ్చయత కలిగియుండవచ్చు. ఎందుకంటే దేవుని వాగ్దానాలు నిశ్చయమైనవి.
8. అవును. రక్షణకొరకైన ప్రభువు యొక్క షరత్తులు చెరుపబడినప్పుడు గొప్ప నష్టం వాటిల్లింది. ప్రభువు యొక్క ఏర్పాటులో వాటి ప్రాముఖ్యతను చూచి, ఈ షరత్తులకు లోబడకుండ ప్రభువు (కమీషన్) ఉత్తరువును సీరియస్‌గా తీసికోలేదు.

## సంఘము యొక్క ఐక్యత

*(అధ్యాయం 17 కొరకైన ప్రశ్నలు - 198వ పేజీలో కన్పిస్తాయి)*

1. ఏకత్వము మనోహరమైనది ఎందుకంటే అది క్రీస్తునందలి విశ్వాసాన్ని వృద్ధిచేస్తుంది. అది ఉత్తమమైనది ఎందుకంటే క్రీస్తు దాని కొరకు ప్రార్థించాడు.
2. ఆయన సిలువ మరణానికి ముందు, విశ్వాసులందరు ఏకమైయుండాలని క్రీస్తు ప్రార్థించాడు.
3. యేసు క్రీస్తు నామములో పౌలు ఏకత్వం కొరకు విన్నవించుకున్నాడు.
4. ఒక్క కుటుంబంలోని సభ్యులవలె, క్రైస్తవులు క్రీస్తుతోను ఒకనితోనొకడును ఏకమైయున్నారు.
5. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు, మిగిలిన క్రైస్తవులతో అతడు/ఆమె ఏకం చేయబడతాడు (బడుతుంది).
6. సంఘము ఉపదేశంలోను విశ్వాసంలోను ఏకత్వం కలిగియుంది, కాని ఆ

ఏకత్వాన్ని కాపాడుకొనవలసిన మార్గమేదంటే, ప్రతి క్రైస్తవుడును లేఖనముల యొక్క ఉపదేశానికి లోబడినవాడైయుండడమే.

7. క్రీస్తు యొక్క అభీష్టానికి లేక చిత్తానికి విధేయత ఏకత్వాన్ని ఉత్పత్తి చేస్తుంది.
8. ప్రతి క్రైస్తవుడును బైబిలునకు లోబడాలనే శ్రద్ధగలవాడైయుంటే, ఉపదేశంలో ఏకత్వం వస్తుంది, అయితే అనుదిన జీవితంలో ఏకత్వం ఒకరి యెడల ఒకరు శ్రద్ధ లేక అక్కర చూపడంవలన వస్తుంది. సంఘానికి ఈ రెండూ అవసరమే.
9. ఐక్యతను కాపాడుకొనడానికిగాను, క్రైస్తవులు తమ సహోదరులను, సహోదరీలను (అన్నదమ్ములను అక్కచెల్లెండ్లను) ప్రేమతోను కనికరముతోను ఆలోచింపవలసి యుంటారు. ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాల, కోర్కెల విలువ తగ్గించుకొంటూ, స్వార్థంతో ఏమీ చేయకుండాలి.

## నిత్య బహుమానము మరియు నిత్య శిక్ష

(*అధ్యాయం18 కొరకైన ప్రశ్నలు - 212వ పేజీలో కన్పిస్తాయి*)

1. దేవుడు ప్రేమ, దయ, దీర్ఘశాంతముగలవాడై యుండియు, ఆయన ఉగ్రతగల వాడును పగతీర్చుకొను వాడును కూడా అయ్యున్నాడు.
2. దుష్టులు నిత్యత్వమంతటిలో అంతంలేకుండ శిక్షింపబడుతునే ఉంటారు. వారు "యుగయుగములు" బాధింపబడుదురని ప్రకటన 14:11 చెప్తుతుంది.
3. నరకమునకు పంపబడినవారు దేవునినుండి వేరు చేయబడినవారై, అగ్ని గంధకములతో వారు బాధింపబడువారై అపవాదితోను వాని దూతలతోను దేవుని యొక్క పగతీర్చుకొనడానికి గురియౌతారు.
4. మొండితనము కలిగి, మారుమనస్సుపొందే హృదయాలు లేనివారై దేవుని ఎరుగక, సత్యానికి లోబడనివారు శిక్షకు పాత్రులౌతారని పౌలు వర్ణించాడు.
5. మన అత్యున్నతమైన గమ్యము నరక యాతనలు తప్పించుకొని పరలోకం చేరడమైయుండాలి.
6. పాత నిబంధన క్రిందనున్న వారు కనాను దేశాన్ని, కలిమితోను దీర్ఘాయువుతోను వాగ్దానం చేయబడ్డారు. క్రైస్తవులైతే పరలోకంలో నిత్య నివాసానికి వాగ్దానం చేయబడ్డారు.
7. "హెవెన్" అనేది మూడు విధాలైన పరిధులను సూచిస్తుంది; (1) మేఘాలు ఉండి, పక్షులు ఎగిరే ఆకాశం; (2) నక్షత్రాలతోను నక్షత్రరాసులతోను కూడిన విశ్వం; మరియు (3) దేవుని నివాస స్థలము. (గమనిక: దేవుని నివాస స్థలమే

తెలుగులో పరలోకమని తెలుపబడింది.)

8. దేవుడు మనకు వెలుగై యుంటాడు గనుక సూర్యుడైనను చంద్రుడైనను దీపకాంతియైనను మనకు అక్కర ఉండదు. భౌతికమైన ఆహారము మనకు అవసరముండదు, ఏలయనగా జీవవృక్షఫలాలు మనకు అందుబాటులో ఉంటాయి.
9. దేవుని చిత్తాన్ని జరిగించేవారు పరలోకానికి వెళ్లుతారు.

## మారుమనస్సు

(అధ్యాయం *19* కొరకైన ప్రశ్నలు – *224*వ పేజీలో కన్పిస్తాయి)

1. అతని మరణం తరువాత ధనవంతుని ప్రాధాన్యతలు మారిపోయాయి. తన ఆత్మ యొక్క స్థితిని గూర్చి తాను అక్కరగలవాడైయున్నాడు. ఆత్మసంబంధమైన తన అన్నదమ్ముల స్థితిని గూర్చియు ఆలోచిస్తున్నాడు.
2. "మారుమనస్సు" అనేది మూలరాయి వంటి పదం. ఎందుకంటే, మారుమనస్సు పొందినవారే క్రైస్తవులు కాగలరు. వాస్తవానికి, నిత్య జీవానికి ద్వారం నిజమైన మారుమనస్సువలననే తెరువబడుతుంది.
3. యూదా యొక్క (అనుతాపము) పశ్చాత్తాపము (మత్తయి 27:3), కేవలం పశ్చాత్తాపముకంటె మారుమనస్సు ఎక్కువైనదని ప్రదర్శిస్తుంది. యేసును అప్పగించానని యూదా దుఃఖపడ్డాడే గాని, అతడు మారుమనస్సు పొందలేదు.
4. దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును పుట్టించును. దైవ చిత్తానుసారమైన దుఃఖము ఆ విధానంలో ఒక భాగమే గాని, దానంతట అదే మారుమనస్సు కానేరదు.
5. సంపూర్ణ తీర్మానంతో సౌలు తన చిత్తాన్ని (యిష్టాన్ని) మార్చుకొన్నందున మారుమనస్సు అనేది స్పష్టంగా చూపబడింది. క్రీస్తు సంఘాన్ని హింసించడం అతడు మానివేశాడు, తన జీవితం సంపూర్తిగా ప్రభువైన యేసుకు సమర్పించుకున్నాడు.
6. "విగ్రహములను విడిచిపెట్టి, జీవముగల...దేవునికి దాసులగుటకు" వచ్చినందున పౌలు థెస్సలొనీకయులను మెచ్చుకున్నాడు (1 థెస్స. 1:9). మారుమనస్సు అంటే కేవలం పాపమునుండి మరలుటయే గాక, దేవుని వైపుకు తిరుగుటయై యుందని వారు ప్రదర్శించారు.

7. మారుమనస్సు అనేది కేవలం పాపములను ఒప్పుకొనుట మాత్రమే కాదు. పాపంనుండి మరలాలి క్రీస్తు వైపుకు తిరగాలి. మరొక వ్యక్తి యొద్ద తన పాపములను ఒప్పుకొనడం మారుమనస్సు అని కొందరు తలంచుతారు. పాపాన్ని అంగీకరించడం ప్రాముఖ్యమే (యాకోబు 5:16). కాని పాప సంబంధమైన అభ్యాసాన్ని విసర్జించవలసియుంది.
8. దేవుని యొక్క మంచితనము, బహుమానము యొక్క వాగ్దానము, శిక్షను గూర్చిన భయము అనే మూడును మారుమనస్సుకు లేఖనములు ప్రసాదించే ప్రేరేపణలు.

## ప్రభువైన యేసుతో నీవు ఏమి చేయబోతావు?

(*అధ్యాయం 20 కొరకైన ప్రశ్నలు – 243వ పేజీలో కన్పిస్తాయి*)

1. పరలోకమందున్న (తండ్రియొద్దకు) క్రీస్తే మార్గము గనుక, ఆయన చిత్తం పట్ల మన ప్రతిచర్య (జవాబు) మీద నిత్యత్వాన్ని మనం ఎక్కడ గడప బోతామో అనేది ఆధారపడి ఉంది.
2. శిశువులును చిన్న బిడ్డలును బాప్తిస్మము పొందనవసరం లేదు ఎందుకంటే పాపమంటే ఏమో వారు గ్రహించనేరరు.
3. బాప్తిస్మము పాపక్షమాపణ కొరకు; పాపమన్నింపు కొరకు.
4. క్రొత్త నిబంధన సంఘాన్ని గుర్తించడానికి ఈ క్రింది ప్రశ్నలను అడుగు: "వారు క్రొత్త నిబంధన సంఘంగా ఉండడానికి ప్రయత్నిస్తున్నారా?" "ప్రతి ఆదివారం వారు ప్రభురాత్రి భోజనంలో పాలు పొందుతున్నారా?" "వాయిద్యములు లేకయే వారు పాడుతున్నారా?" "వారు ప్రభువైన యేసు నామమున ప్రార్థన చేస్తున్నారా?" "ప్రతి ఆదివారం తమకు కలిగినదానిలోనుండి (కానుకలు) సమర్పిస్తున్నారా?" "వారు ఎలా ఆర్గనైజ్ అవుతున్నారు?" "వారికి భూసంబంధమైన హెడ్ క్వార్టర్స్ ఉందా?" "వారి (మిషన్) పని ఏమి?"
5. బాప్తిస్మమనేది నీటిలో సమాధి చేయబడడమని రోమా 6:4 బోధిస్తుంది.
6. క్రైస్తవుని జీవితాన్ని సంక్షిప్తం చేసి చెప్పాలంటే అతడు క్రీస్తులోనికి బాప్తిస్మం పొందాడని క్రీస్తును వెంబడిస్తున్నాడని చెప్పవచ్చు.
7. దేవునికి క్రీస్తు యొక్క నమ్మకమైన విధేయతను అనుకరించేలా ఒక క్రైస్తవుడు దేవుని వాక్యానికి సమీపంగా నిలిచియుంటాడు.
8. ప్రతి ఆదివారం లేక ప్రభువు దినం క్రైస్తవులు కూడి పాడుతూ, ప్రార్థించుతూ,

దేవుని వాక్యాన్ని చదువుతూ, ప్రభురాత్రి భోజనంలో పాలుపొందుతూ, మరియు తమకు కలిగిన దానిలోనుండి కానుకలు సమర్పించుతూ దేవుని ఆరాధిస్తారు.

9. ప్రభురాత్రి భోజనాన్ని ఏర్పాటు చేయడంలో ప్రభువు పులియని రొట్టెను, ద్రాక్షారసాన్ని ఉపయోగించారు.
10. ఒకడు క్రైస్తవుడుగామారి, క్రైస్తవుడుగానే జీవించాలంటే నీవు (1) క్రీస్తునొద్దకు రావాలి, (2) ఆయన కొరకు జీవించడానికి ఆరంభించాలి, (3) యితర క్రైస్తవులతో కూడి క్రమంగా ఆరాధించాలి, మరియు (4) యితరులకు సేవ చేయడానికి ఆరంభించాలి.